ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



యాదాద్రి భువనగిరి

5 గురువారం 6 జూన్ 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.174	270	300
సూర్యాపేట	రూ.172	242	272
నల్లగొండ	రూ.172	240	270

ఉష్ణోగ్రత గరిష్ఠం 38.5 । కనిష్ఠం 24.0

భువనగిరిలో కాంగ్రెస్ జోష్

- చామలకు 2,22,170ఓట్ల మెజార్టీ
- భువనగిరిలో మూడోసారి విజయం
- పోటీ ఇవ్వని బీజేపీ, బీఆర్ఎస్



•8లో..



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

•8లో..

ఎన్నికల్లో ఓడినా ప్రజలకు చేరువయ్యాం

సమస్యల పరిష్కారానికి పోరాట పంథా కొనసాగిస్తాం

సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్







ఉమ్మడి జిల్లాలో పైచేయి

- భారీ మెజార్టీలతో ఎంపీ సీట్లు కైవసం
- అనూహ్యంగా రెండోస్థానంలోకి వచ్చిన బీజేపీ
- బీఆర్ఎస్‌కు భారీగా తగ్గిన ఓటింగ్
- బీజేపీకి క్రాస్ అయినట్టుగా అంచనా





యాదాద్రి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): భువనగిరి కేంద్రంగా ఎన్నో ఉద్యమాలు ఊపిరి పోసుకున్నాయి. భూమి కోసం, భుక్తి కోసం జరిగిన పలు ఉద్యమాలకు వేదిక ఈ ప్రాంతం. మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ కీలక భూమిక పోషించింది. భువనగిరి ఖిల్లాపై జెండా ఎగురవేయాలని ప్రధాన పార్టీలు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో అధికార, విపక్ష నేతల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లతో రాజకీయ యుద్ధం నడిచింది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని కాంగ్రెస్, జెండా పాతాలని బీజేపీ, పూర్వ వైభవాన్ని చాటాలని బీఆర్ఎస్ ముమ్మర ప్రయత్నాలు చేశాయి. నెల రోజులు పాటు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ అగ్రనేతలంతా విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి క్యామ మల్లేష్, బీజేపీ నుంచి బూర నర్సయ్యగౌడ్, సీపీఎం నుంచి ఎండీ.జహంగీర్‌తో పాటు మొత్తం 39మంది అభ్యర్థులు బరిలో దిగారు. మంగళవారం వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పైచేయి సాధించి సిట్టింగ్ స్థానాన్ని మరోసారి నిలుపుకుంది. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తాయని ఊహించగా, 2.22లక్షల మెజార్టీతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం సాధించారు.

సవాల్‌గా తీసుకున్న ఎమ్మెల్యేలు

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించే బాధ్యతను కాంగ్రెస్ అధిష్ఠానం జిల్లా ఎమ్మెల్యేలకు అప్పగించింది. దీంతో వారు సవాల్‌గా తీసుకున్నారు. భువనగిరి నియోజకవర్గం పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ఒక్క జనగామ మినహా ఇబ్రహీంపట్నం, భువనగిరి, ఆలేరు, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. గతంలో ఎంపీగా పనిచేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి అధిష్ఠానం వ్యూహాత్మకంగా నియోజకవర్గ ఇన్‌చార్జీ బాధ్యతను అప్పగించింది. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని తుంగతుర్తిలో 70,163 ఓట్ల మెజార్టీ, మునుగోడులో 53,706, నకిరేకల్‌లో 37,683, జనగామలో 31,235, ఆలేరులో 15,260, భువనగిరిలో 10,273, ఇబ్రహీంపట్నంలో 3,969 ఓట్ల మెజార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి లభించింది.

గత ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ

భువనగిరి నియోజకవర్గం ఏర్పడ్డాక తొలిసారి కాంగ్రెస్ నుంచి ఎంపీగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపొందారు. నాడు 1,39,978 ఓట్ల మెజార్టీతో ఆయన విజయం సాధించారు. 2014లో టీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ 30,494ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 5,119 ఓట్లతో గెలుపొందారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి 2,22,170 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు.

బీఆర్ఎస్‌కు భారీగా తగ్గిన ఓటింగ్

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నల్లగొండ లోక్‌సభ స్థానాన్ని మార్పు చేసి, 2008లో భువనగిరి నియోజకవర్గం ఏర్పడింది. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 18,04,930మంది ఓటర్లు ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీఆర్ఎస్‌కు ఓటింగ్‌శాతం గణనీయంగా తగ్గింది. అది బీజేపీకి కొంత మేర బదలాయింపు జరిగినట్టు అంచనా. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఏ డు నియోజకవర్గాల్లో 8,17,279 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థులకు 5,60,002 ఓట్లు, బీజేపీ అభ్యర్థులకు 74,482 ఓ ట్లు వచ్చాయి. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 6,29,143 ఓట్లు (44.99శాతం), బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌కు 4,06,973 ఓట్లు (29.04శాతం), బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కు 2,56,187 ఓట్లు (18.28శాతం), సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌కు 28,730 ఓట్లు (2.05శాతం) వచ్చాయి. నోటాకు 4,646 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీఆర్ఎస్‌కు 3,03,815ఓట్లు తగ్గాయి. అయితే బీజేపీకి గణనీయంగా 3,32,491 ఓట్లు పెరిగాయి. తెలంగాణలో గెలిచే స్థానాల్లో భువనగిరి కూడా ఉండాలని ఈ స్థానానికి బీజేపీ ప్రాధాన్యం ఇచ్చింది. దీంతో నియోజకవర్గంలో కేంద్రమంత్రులు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంట్ పరిధిలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీల వారీగా అభ్యర్థులకు వచ్చిన ఓట్లు

నియోజకవర్గం	కాంగ్రెస్ అభ్యర్థి	వచ్చిన ఓట్లు	బీఆర్ఎస్ అభ్యర్థి	వచ్చిన ఓట్లు	బీజేపీ అభ్యర్థి	వచ్చిన ఓట్లు
భువనగిరి	అనిల్‌కుమార్‌రెడ్డి	1,02,742	పైళ్ల శేఖర్‌రెడ్డి	76,541	నారాయణరెడ్డి	9,200
ఆలేరు	బీర్ల అయిలయ్య	1,22,140	గొంగిడి సునీత	72,504	పడాల శ్రీనివాస్	9,659
నకిరేకల్	వేముల వీరేశం	1,33,540	చిరుమర్తి లింగయ్య	64,701	నకిరకంటి మొగులయ్య	5,668
మునుగోడు	రాజగోపాల్‌రెడ్డి	1,19,624	ప్రభాకర్‌రెడ్డి	79,034	చెలిమెల కృష్ణారెడి	22,319
తుంగతుర్తి	మందుల సామెల్	1,29,535	గాదరి కిషోర్‌కుమార్	78,441	కడియం రాంచంద్రయ్య	4,412
ఇబ్రహీంపట్నం	మల్‌రెడ్డి రంగారెడ్డి	1,26,506	మంచిరెడ్డి కిషన్‌రెడ్డి	89,806	నోముల దయానంద్	15,490
జనగామ	కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి	83,192	పల్లె రాజేశ్వర్‌రెడ్డి	98,975	ఆరుట్ల దేశమంతారెడ్డి	7,734
	మొత్తం	8,17,279	మొత్తం	5,60,002	మొత్తం	74,482

ఫలించిన జానారెడ్డి వ్యూహం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తనదైన మార్క్‌తో రాజకీయాలను శాసించిన నేతగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి పేరుంది. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఒక సారి సమితి అధ్యక్షుడిగా, ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలవడం, ఉమ్మడి రాష్ట్రంలో అత్యధిక కాలం మంత్రిగా పనిచేసిన అనుభవం, ఏ మంత్రి నిర్వహించనన్ని శాఖలను నిర్వహించిన తీరుతో పాటు రాష్ట్ర ఏర్పాటయ్యాక ప్రతిపక్ష నేతగానూ ఆయన తనదైన ముద్ర చాటుకున్నారు. నాగార్జునసాగర్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించిన జానారెడ్డి, తెలంగాణ కాంగ్రెస్‌కు పెద్ద దిక్కుగా నిలిచారు. ఆయన పోటీ నుంచి తప్పుకొని తన కుమారులిద్దరినీ ప్రత్యక్ష రాజకీయాల్లో నిలబెట్టారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో నాగార్జునసాగర్ అసెంబ్లీ స్థానం నుంచి చిన్నకుమారుడు జైవీర్‌రెడ్డిని బరిలో నిలిపి భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపారు. తాజాగా, లోక్‌సభ ఎన్నికల్లో పెద్ద కుమారుడు రఘువీర్‌రెడ్డికి నల్లగొండ ఎంపీ టికెట్ ఇప్పించి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో ఢిల్లీకి పంపుతున్నారు. ప్రత్యక్ష ఎన్నికల నుంచి తప్పుకొని ఇద్దరు కుమారులను ఆరు నెలల సమయంలో చట్టసభలకు పంపడం ద్వారా రాజకీయాల్లో తన వారసత్వాన్ని జానారెడ్డి కొనసాగించినట్లయింది. 2014 నుంచి మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని పెద్ద కుమారుడు రఘువీర్ ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యపడలేదు. తాజాగా, నల్లగొండ ఎంపీగా ఆయనకు అవకాశం దక్కి, తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు.

నల్లగొండ, జూన్ 5 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోటగా మరోసారి రుజువు కాగా, పోటీగా మరో జాతీయ పార్టీ బీజేపీ పట్టు పెంచుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఏడు శాతానికి లోపే ఓటు బ్యాంకు ఉన్న కమలం పార్టీ ఆరు నెలల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆవిర్భవించింది. అసెంబ్లీ ఎన్నికలవరకు కాంగ్రెస్‌కు ధీటుగా ఉన్న బీఆర్ఎస్ చతికిలపడి ఊహించని విధంగా మూడో స్థానానికి పడిపోయింది. బీఆర్ఎస్ స్థానంలోకి బీజేపీ వచ్చి చేరింది. ఒకప్పుడు నల్లగొండ అంటే గుర్తుకొచ్చే కమ్యూనిస్టు పార్టీలు ఉనికిని కాపాడుకునే పరిస్థితి నెలకొంది. రెండు లోక్‌సభ స్థానాల నుంచి గెలుపొందిన నేతలిద్దరూ రఘువీర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి గతంలో ఎవ్వరూ సాధించని మెజార్టీతో లోక్‌సభలో అడుగుపెడుతున్నారు.

రెండో స్థానంలో నిలిచిన బీజేపీ

లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్‌ని తోసిరాజని బీజేపీ రెండోస్థానానికి ఎగబాకింది. ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు శాతానికి పరిమితమైన బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుంది. అదే సమయంలో అసెంబ్లీ ఎన్నికల్లో ద్వితీయ స్థానంలో ఉండడంతో పాటు బలమైన ఓటు బ్యాంకు సాధించిన బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల్లో వెనుకబడింది. ఉమ్మడి జిల్లాలో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని భువనగిరి, ఆలేరు, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో బీజేపీ రెండో స్థానంలో నిలిస్తే, నల్లగొండ పార్లమెంట్‌లో నల్లగొండ, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండో స్థానానికి వచ్చింది. సూర్యాపేట, తుంగతుర్తి, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్, కోదాడ, దేవరకొండ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ద్వితీయ స్థానం కొనసాగించింది. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ సంప్రదాయ ఓటర్లు బీజేపీవైపు మళ్లారని అంతా అంచనా వేస్తున్నారు. ఇదే ఊపును బీజేపీ కొనసాగిస్తుందా? పార్టీని అన్ని స్థాయిలకు విస్తరించడంతో పాటు, స్థానిక నేతలకు ప్రాధాన్యమివ్వడం, రాష్ట్ర ప్రభుత్వంపై, ప్రజా సమస్యలపై ధీటుగా పోరాడే నాయకత్వాన్ని ప్రోత్సహిస్తే తప్ప బీజేపీ ఉమ్మడి జిల్లాలో పుంజుకోవడానికి అవకాశం లేదని విశ్లేషకులు చెబుతున్నారు.

పంతం నెగ్గించుకున్నారు

అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీలతో జిల్లాలోని 11 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్, అదే వ్యూహంతో పార్లమెంటు స్థానాలను గెలిచింది. జాతీయస్థాయిలో అత్యధిక మెజార్టీ సాధిస్తామని ప్రతినబూనిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట నిలబెట్టుకున్నారు. నల్లగొండ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచి, ప్రస్తుతం మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అధిష్ఠానం నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడంతో ఈ ఎన్నికను ఆయన ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రులు జానారెడ్డి, దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి, జైవీర్‌రెడ్డి, బాలూనాయక్, బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి అసెంబ్లీ ఎన్నికలకు మించిన మెజార్టీలను అన్ని నియోజకవర్గా ల్లో వచ్చేలా పోల్ మేనేజ్‌మెంట్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిన సూర్యాపేట నియోజకవర్గంలోనూ పార్టీ ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ దక్కింది. మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో అసెంబ్లీ కంటే అదనపు మెజార్టీలు వచ్చాయి. భువనగిరికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇన్‌చార్జిగా ఉండగా, అభ్యర్థి గెలుపు బాధ్యతను ఆయన భుజస్కంధాలపై పెట్టారు. ఎమ్మెల్యేలను, పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేస్తూ కిరణ్‌కుమార్‌రెడ్డి విజయానికి బాటలు వేశారు. ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీర్ల అయిలయ్య, మందుల సామేల్, వేముల వీరేశం, మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు నాయకులు, క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ బూత్‌ల వారీగా, గ్రామాల వారీగా పటిష్ట పోల్ మేనేజ్‌మెంట్ నిర్వహించారు. దీంతో గతంలో రానంత మెజార్టీ వచ్చింది.



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని అభినందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఉత్కంఠగా ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

» పోలైన ఓట్లు 3.36లక్షలు » 96 టేబుల్స్‌పై కౌంటింగ్ » ఒక్కో రౌండ్‌లో 96వేల ఓట్ల లెక్కింపు » రెండు బ్యాచ్‌లుగా అధికారులు, సిబ్బంది నియామకం



నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

నల్లగొండ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక కౌంటింగ్‌లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు సుదీర్ఘంగా సాగుతోంది. 96వేల ఓట్లు లెక్కింపు చేపట్టిన మొదటి రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిపై ఆధిక్యతలో ఉన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఆయనకు 6వేల పైచిలుకు ఆధిక్యత మొదటి రౌండ్లో వచ్చినట్టు సమాచారం. అయితే చెల్లని ఓట్ల పరిశీలనకు ఎక్కువ సమయం పడుతుండటం వల్లే మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు ఆలస్యంగా సాగిందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఇద్దరు అభ్యర్థుల తరువాత బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కుమార్‌కు అధిక ఓట్లు వచ్చినట్టు సమాచారం. మొదటి రౌండ్లో మొత్తం 96వేల ఓట్లు లెక్కించారు. ఈ ఎన్నికలో 52మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 4.63లక్షల ఓట్లు ఉండగా, 3,36,013 ఓట్లు పోలయ్యాయి. గురువారం సాయంత్రానికి మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తయ్యే అవకాశం ఉంది. మొదటి ప్రాధాన్య ఓట్లలో కోటా ఓటు (చెల్లిన ఓట్లలో 50శాతం+1) ఏ అభ్యర్థికీ రాకపోతే రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కిస్తారు.

96 టేబుల్స్‌పై కౌంటింగ్

ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు కోసం 96 టేబుల్స్ ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్ వద్ద ఒక్కో రౌండ్‌లో 1,000 ఓట్లను లెక్కిస్తారు. ఈ లెక్కన ఒక్క రౌండ్‌కు 96వేల ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు నాలుగు రౌండ్లలో పూర్తికానుంది. మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవ్వరికీ కోటా ఓటు (చెల్లిన ఓట్లలో 50శాతానికి అదనంగా ఒక ఓటు) రాకపోతే ఎలిమినేషన్ పద్ధతిలో ద్వితీయ ప్రాధాన్య ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ సరళిని అంచనా వేసిన విశ్లేషకులు ద్వితీయ ప్రాధాన్య ఓట్లతోనే ఫలితం వెలువడుతుందని పేర్కొంటున్నారు. ఓట్ల లెక్కింపు గురువారం రాత్రికి పూర్తయ్యే అవకాశం ఉందని అంచనా.

కౌంటింగ్ నిరంతరాయంగా సాగేలా

కౌంటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా సాగనుండడంతో ఎక్కడా ఆటంకం లే కుండా ఉండేందుకు వీలుగా అధికారులు, సిబ్బందిని రెండు బ్యాచులుగా వి భజించారు. 900 మంది చొప్పున రెండు బృందాలను ఏర్పాటు చేశారు. ఒక బృందం సాయంత్రం 7గంటలకు విధులు ముగించుకొని వెళ్లగా, మరో బృం దం మరుసటి రోజు ఉదయం వరకు కౌంటింగ్‌లో పాల్గొంటుంది. గురువా రం సాయంత్రానికే ఎట్టి పరిస్థితుల్లో కౌంటింగ్ పూర్తి చేసే లక్ష్యంతో రిటర్నింగ్ అధికారి,నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఏర్పాట్లు చేశారు.

ద్వితీయ ప్రాధాన్యమే కీలకం

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డితో పాటు స్వతంత్ర అభ్యర్థి అశోకుమార్ మధ్య బలమైన పోటీ నడిచింది. మొదటి ప్రాధాన్య ఓట్ల అనంతరం వీరిలో ఎలిమినేట్ అయ్యే అభ్యర్థులకు వచ్చే ద్వితీయ ప్రాధాన్య ఓట్లే కీలకమయ్యే అవకాశం ఉంది.

పటిష్ట భద్రత

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లా ఎస్పీ చందనాదీప్తి ఆధ్వర్యంలో పోలీస్‌శాఖలోని అన్ని ర్యాంకులకు చెందిన 800మంది సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఒక్కో కౌంటింగ్ హాల్ వద్ద డీఎస్పీ ర్యాంకు అధికారి బందోబస్తును పరిశీలిస్తున్నారు. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనతో పాటు అధికారులు, పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్‌రూంలు తెరచి బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాల్‌లోకి తరలించారు. కౌంటింగ్ సరళిని కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థి పరిశీలించారు.



సీఎంను కలిసిన చామల

యాదాద్రి, జూన్5(ఆంధ్రజ్యోతి): భువనగిరి ఎంపీగా గెలుపొందిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీగా గెలుపొందిన చామలను, భారీ మెజార్టీ వచ్చేందుకు కృషిచేసిన ఎన్నికల ఇన్‌చార్జి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలను సీఎం అభినందించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కిరణ్‌కుమార్‌రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు.



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చామల, రాజగోపాల్‌రెడ్డి, కుంభం, అయిలయ్య

బంగారు దుకాణంలో ఐటీ అధికారుల దాడులు

మిర్యాలగూడ అర్బన్, జూన్ 5: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీదేవి ట్రేడర్స్ బంగారు దుకాణంలో ఐటీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఏపీలోని కావలి టోల్‌గేట్ వద్ద ఆర్టీసీ బస్సులో ఐదుగురు మహిళలు తరలిస్తున్న రూ.1.61 కోట్ల నగదు, వెంక టాచలం టోల్‌గేట్ వద్ద రూ. 90లక్షలు విలువైన కేజీ 658 గ్రామల బంగా రాన్ని పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదు, బంగారాన్ని పోలీసులు ఐటీ అధికారులకు అప్పగించారు. తరలిస్తున్న బంగారానికి సంబంధించిన బిల్లులపై మిర్యాలగూడలోని శ్రీదేవి ట్రేడర్స్ చిరునామా ఉండడంతో విచారణ చేపట్టిన అధికారులు మిర్యాలగూడ పట్టణానికి వచ్చి దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. దుకాణంలోని రికార్డులను మూడు గంటలకు పైగా పరిశీలించిన ఐటీ అధికారులు ఎలాంటి వివరాలు వెల్లడించకుండానే వెనుదిరిగారు. పట్టణంలో ఐటీ దాడులు జరుగుతున్నాయని తెలుసుకున్న వ్యాపారులు దుకాణాలను మూసి వేసి పార్లమెంట్ ఎన్నికల ఫలితాల విశ్లేషణలో పడ్డారు.



బ్యాలెట్ బాక్సులు తీసుకెళ్తున్న సిబ్బంది



తీన్మార్ మల్లన్న, రాకేష్‌రెడ్డి కరచలనం



కౌంటింగ్ హాల్‌లో అభ్యర్థులు



కలెక్టర్ సమక్షంలో స్ట్రాంగ్ రూం తెరుస్తున్న అధికారులు

కౌంటింగ్ ప్రక్రియ షురూ..

వరంగల్ - ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. జిల్లాకేంద్రం సమీపంలోని అనిశెట్టిదుప్పలపల్లి గోదాముల్లో భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులను నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన పర్యవేక్షణలో కౌంటింగ్ హాల్‌కు తరలించారు. పోలింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతను ఎస్పీ చందనదీప్తి పర్యవేక్షిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్‌మల్లన్న, బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిలు కౌంటింగ్‌లు సరళిని పరిశీలించారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.30 | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.40,7.30 | సత్యం - అమీర్‌పేట్ 10.25,7.15 | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.45pm | ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.15,7.50 | ఆర్.కె. - బంజారాహిల్స్ 10.40pm | ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 2.35pm | గలేరియా - పంజాగుట్ట 11.00,7.50 | ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm | పివిఆర్ - ఎర్రమంజిల్ 11.05,4.25 | పివిఆర్ - ముసారాంబాగ్ 5.00pm | ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.25pm

అట్రియమ్ - గచ్చిబౌలి 2.10pm | ఎస్2 సోమ - మల్లాపూర్ 7.20pm | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 5.00pm | ఎం.పి మాల్ - కాచిగూడ 10.20pm | జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm | నెక్సస్ సత్య - కవాడిగూడ 1.45pm | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.40pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.35pm

పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.45pm | మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm | సుధా - శాలిబండ 1.00pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.00pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30,10.30 | సినీ ప్లానెట్ - కొంపల్లి | సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35,7.45 | రాధిక - కాప్రా 1.35pm

ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.35,7.25 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.35pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10pm | సినిమాస్ - బాలానగర్ 11.00pm | సినిమాస్ - చందానగర్ 11.00pm | లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,4.15

మూవీటైమ్ - అమీర్‌పేట | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | షా షహెన్‌షా - చింతల్ | మూవీమ్యాక్స్ - మౌలాలి 4.45pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40,7.35

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 | శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00 | ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.15,2.15,6.00,9.00
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00 | తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | సెన్సేషన్ 70 ఎంఎం - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30 | మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 11.15,2.30,6.15,9.30 | శ్రీ లక్ష్మి క.మం. 70 - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00 | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం | తిరుమల - కరీంనగర్ | ప్రతిమ - కరీంనగర్ | శ్రీనివాస - కరీంనగర్ | రాజేష్ 70 - గోదావరిఖని | అన్నపూర్ణ - జమ్మికుంట | నటరాజ్ 70 - నిజామాబాద్ | గీతా - నిజామాబాద్ | వేమమాల్ - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూరు | దర్శన్ 70 - కామారెడ్డి | వెంకటేశ్వర 70ఎంఎం - మహబూబ్‌నగర్ | సాయిబాబా - షాద్‌నగర్ | మల్టీప్లెక్స్ - గద్వాల్ | తిరుమల - సూర్యపేట | విష్ణురామ్ సినిమాస్ - కోదాడ | బిహెచ్ఆర్ 70 - కోదాడ | నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్ | జెమినిగోల్డ్ - మంచిర్యాల | శ్రీనివాస 70 - సిద్దిపేట | లక్ష్మి 70ఎంఎం - తాండూరు | నటరాజ్ 70 - హుజురాబాద్ | సినీమ్యాక్స్ 70 - జహీరాబాద్ | అశోక 70ఎంఎం - కల్వకుర్తి | మురళీ - రాయచూర్

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి | భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఆర్.కె. - బంజారాహిల్స్ | ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | గలేరియా - పంజాగుట్ట | ఐకాన్ - హైటెక్‌సిటీ | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | అట్రియమ్ - గచ్చిబౌలి | ఎస్2 సోమ - మల్లాపూర్ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎం.పి మాల్ - కాచిగూడ | జిఎస్ఎమ్ - మదీనగూడ | నెక్సస్ సత్య - కవాడిగూడ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మంత్రామాల్ - అత్తాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | సినిమాస్ - బాలానగర్ | సినిమాస్ - చందానగర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | షా షహెన్‌షా - చింతల్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | మూవీమ్యాక్స్ - మౌలాలి | జె.పి.సినిమాస్ - చందానగర్ | అపర్ణ నియో - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎం ఎం - నారాయణగూడ

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00 | స్వప్న 70ఎంఎం - కాటెదాన్ 11.15,2.15,6.00,9.00 | ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00 | శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00 | మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 11.15,2.30,6.15,9.30

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.40am | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 9.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50pm | ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50pm | ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00pm | ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 8.20pm | గలేరియా - పంజాగుట్ట 4.55pm | ఐకాన్ - హైటెక్‌సిటీ 8.10pm | పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45pm | పివిఆర్ - ముసారాంబాగ్ 10.45pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm | అట్రియమ్ - గచ్చిబౌలి 2.10pm | ఎస్2 సోమ - మల్లాపూర్ 4.45pm | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.40pm | ఎం.పి మాల్ - కాచిగూడ | జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50pm | నెక్సస్ సత్య - కవాడిగూడ 2.50pm | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 7.40pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00pm
పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.40pm | మంత్రామాల్ - అత్తాపూర్ 1.00pm | సుధా - శాలిబండ 12.00pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | సినీప్లానెట్ - కొంపల్లి 1.30pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30am | ఏషియన్ రాధిక - కాప్రా 10.40am | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.45pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | సినిమాస్ - బాలానగర్ 5.00pm | సినిమాస్ - చందానగర్ 5.00pm | లక్ష్మీనరసింహ - మియాపూర్ 2.20pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.20pm | మూవీటైమ్ - అమీర్‌పేట | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am | టివోలి - సికింద్రాబాద్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am | షా షహెన్‌షా - చింతల్ | మూవీమ్యాక్స్ - మౌలాలి 1.15,7.15 తమిళ్: 10.45pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.50pm | అపర్ణ నియో - నల్లగండ్ల

ఎస్2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | అశోక 70 - హన్మకొండ | ప్రతిమ - కరీంనగర్ | శ్రీనివాస - కరీంనగర్ | మురళీ డీలక్స్ - జమ్మికుంట | నటరాజ్ 70 - నిజామాబాద్ | గీతా - నిజామాబాద్ | వేమమాల్ - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూరు | బృందావన్ 70 - ఆర్మూరు | శ్రీనివాస 70 - వనపర్తి | శ్రీనివాస - మహబూబ్‌నగర్ | సాయి డీలక్స్ - నర్సాపూర్ | మల్టీప్లెక్స్ 70 - గద్వాల్ | తిరుమల - సూర్యపేట | విష్ణురామ్ సినిమాస్ - కోదాడ | బిహెచ్ఆర్ 70 - కోదాడ | అలంకార్ 70 - సూర్యపేట | జెమినిగోల్డ్ - మంచిర్యాల | మహేశ్వరి - నారాయణపేట | మురళీ సినిమాస్ - రాయచూర్

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | తారాకరామ 70ఎంఎం - కాచిగూడ | భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | శ్రీరాములు 70ఎంఎం - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఆర్.కె. - బంజారాహిల్స్ | ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | గలేరియా - పంజాగుట్ట | ఐకాన్ - హైటెక్‌సిటీ | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | అట్రియమ్ - గచ్చిబౌలి | ఎస్2 సోమ - మల్లాపూర్ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎం.పి మాల్ - కాచిగూడ | జిఎస్ఎమ్ - మదీనగూడ | నెక్సస్ సత్య - కవాడిగూడ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మంత్రామాల్ - అత్తాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | సినిమాస్ - బాలానగర్ | సినిమాస్ - చందానగర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | షా షహెన్‌షా - చింతల్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | మూవీమ్యాక్స్ - మౌలాలి | జె.పి.సినిమాస్ - చందానగర్ | అపర్ణ నియో - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00

వెంకటసాయి 70ఎంఎం ఎ/సి - కీసర | వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00am | నెక్సస్ సత్య - కవాడిగూడ 10.40am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.15am | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15pm

శ్రీనివాస 70 ఎంఎం- గోదావరిఖని | బాలాజీ 70 ఎంఎం- జగిత్యాల | శ్రీనివాస 70 ఎంఎం- నర్సాపూర్ | వెంకటేశ్వర 70 ఎంఎం- తూప్రాన్
వెంకటరమణ 70 ఎంఎం- తల్లాడ | శ్రీనివాస 70 ఎంఎం- మక్తల్ | శ్రీనివాస 70 ఎంఎం- వనపర్తి | మహానంద 70 ఎంఎం- లక్సెట్టిపేట
అచ్చిరెడ్డి 70 ఎంఎం- హాలియా | శ్రీనివాస 70 ఎంఎం- సోలాపూర్ | తిరుమల 70 ఎంఎం- ములుగు | నేషనల్ 70 ఎంఎం- కల్వకుర్తి
రామకృష్ణ 70 ఎంఎం- నాగర్‌కర్నూల్ | వెంకటేశ్వర 70 - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర 70 ఎంఎం- కొల్లాపూర్ | రాఘవేంద్ర 70 ఎంఎం- దేవరకద్ర
శ్రీదేవి 70 ఎంఎం- కొత్తకోట | అలంకార్ 70ఎంఎం- సూర్యపేట | మల్లేశ్వరి 70ఎంఎం- తిరుమలగిరి | మహేశ్వరి 70 - నారాయణపేట
దేవి 70ఎంఎం ఎ/సి - జడ్చర్ల | తిరందాజ్ 70ఎంఎం- కరీంనగర్ | కనకదుర్గ 70ఎంఎం - గంగావతి

SCREEN MAX PICTURES RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఆర్.కె. - బంజారాహిల్స్ | ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | గలేరియా - పంజాగుట్ట | ఐకాన్ - హైటెక్‌సిటీ | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | అట్రియమ్ - గచ్చిబౌలి | ఎస్2 సోమ - మల్లాపూర్ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎం.పి మాల్ - కాచిగూడ | జిఎస్ఎమ్ - మదీనగూడ | నెక్సస్ సత్య - కవాడిగూడ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మంత్రామాల్ - అత్తాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | సినిమాస్ - బాలానగర్ | సినిమాస్ - చందానగర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | షా షహెన్‌షా - చింతల్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | మూవీమ్యాక్స్ - మౌలాలి | జె.పి.సినిమాస్ - చందానగర్ | అపర్ణ నియో - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఆటో, పాల ట్యాంకర్ ఢీ.. నలుగురికి గాయాలు

భువనగిరి రూరల్ జూన్ 5: ఎదురుగా వస్తున్న పాల ట్యాంకర్ ఆటోను ఢీ కొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రం శివారులోని రాయిగిరిలో బుధవారం జరిగింది. రూరల్ ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్టకు చెందిన ఆటో డ్రైవర్ షేక్‌లాల్ మహ్మద్ యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరుకు చెందిన నర్సింహ, అతని భార్య సౌమ్య, తల్లి ప్రమీలను ఆటోలో భువనగిరికి తీసు కొస్తుండగా మార్గమధ్యలోని రాయిగిరి సర్వీస్ రోడ్డుపై ఎదురుగా వస్తున్న పాల ట్యాంకర్ ఆటోను ఢీకొంది. ఆటోలో ఉన్న నలుగురికి గాయాలయ్యాయి. ఆటో నుజ్జునుజ్జయింది. క్షతగాత్రులను భువనగిరి ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.



మద్దిరాల, చౌటుప్పల్‌లో భారీ వర్షం

● మద్దిరాలలో ఐదు సెంటీమీటర్ల వర్షపాతం ● పిడుగుపాటుకు 21 మూగజీవాలు మృత్యువాత



చౌటుప్పల్ పట్టణంలో కురుస్తున్న వర్షం

చౌటుప్పల్ టౌన్, పెద్దవూర, వలిగొండ, జూన్ 5: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం భారీ వర్షపాతం నమోదైంది. సూర్యాపేట జిల్లా మద్దిరాలలో, యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో బుధవారం సాయంత్రం రెండు గంటల పాటు కుండపోత వర్షం కురిసింది. మద్దిరాలలో ఐదు సెంటీమీటర్లు, చౌటుప్పల్‌లో నాలుగు సెంటీమీటర్ల వర్షపాతం కురియటంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఉదయం నుంచి ఎండతో ఇబ్బందులు పడిన ప్రజలు ఉపశమనం పొందారు. పది రోజుల క్రితం విత్తిన పత్తి విత్తనాలకు ఈ వర్షం జీవం పోసింది. వలిగొండ మండలంలో బుధవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా చల్లపడి ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు కొద్దిసేపు అంతరాయం కలిగింది.



పెద్దవూర మండలం పూల్యాతండాలో పిడుగుపాటుతో మృతిచెందిన మేకలు

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పూల్యాతండా, నీరుటువానిగూడెం గ్రామాల్లో మంగళవారం రాత్రి పిడుగుపాటుకు 20మేకలు మృత్యువాత పడ్డాయి. కుంకుడుచెట్టు గ్రామపంచాయతీలో నీరుటువానిగూడెంలో గ్రామానికి చెందిన నీరుటు సైదయ్యకు చెందిన ఎద్దు ఆరుబయట చెట్టుకు కట్టేయగా పిడుగుపాటుకు గురై మృతిచెందింది. సూర్యాపేట జిల్లాలో బుధవారం 40.9డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా మద్దిరాలలో 40.9డిగ్రీలు, చిలుకూరు మండలంలో అత్యల్పంగా 37.7డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.


పవన్‌మోటార్స్ కారు షోరూంలో చోరీ

●రూ.3.77లక్షలు అపహరణ

మిర్యాలగూడ అర్బన్, జూన్ 5: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని పవన్ మోటార్స్ కారు షోరూంలో దొంగతనం జరిగింది. దొంగలు లాకర్‌ను ధ్వంసం చేసి రూ.3.77లక్షల నగదును ఎత్తుకెళ్లారు. టూటౌన్ సీఐ నాగార్జున బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లి- అద్దంకి బైపాస్‌రోడ్డులో పవన్‌మోటార్స్ కారుషోరూంలో అకౌంటెంట్ దుస్సా రేణు ఈ నెల 2వ తేదీన వచ్చిన లావాదేవీల్లో రూ. 3.77లక్షల నగదును క్యాష్ కౌంటర్‌లోని మినీ లాకర్‌లో భద్రపరిచి ఇంటికి వెళ్లారు. 3వ తేదీ తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో ఇద్దరు దొంగలు ముఖాలకు మాస్క్ ధరించి షోరూం షట్టర్ తాళాలు తెరచి లోపలికి ప్రవేశిం చారు. అకౌంటెంట్ ఛాంబర్‌లోకి వెళ్లి అక్క ఉన్న ఇనుప లాకర్‌ను ధ్వంసం చేసి నగదు ఎత్తుకెళ్లారు. షోరూంను శుభ్రపరిచేందుకు సోమవారం ఉదయం వచ్చిన స్వీపర్ రమణ లాకర్ పగిలి ఉండడాన్ని గమనించి అకౌంటెంట్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చింది. దీంతో అకౌంటెంట్ రేణు షోరూం వద్దకు చేరుకొని సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అకౌంటెంట్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. షోరూంలోని సీసీ కెమెరాల్లో సోమవారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు చోరీ చేస్తున్నట్లు ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



సీసీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాలు





శాస్త్రోక్తంగా నిత్య పూజలు

భువనగిరి అర్బన్, జూన్ 5: యాదగిరిగుట్ట దివ్యక్షేత్రంలో బుధవారం నిత్య కైంకర్యాలు పాంచరాత్రగమశాస్త్ర రీతిలో వైభవంగా నిర్వహించారు. ప్రభాతవేళ సుప్రభాతంతో స్వామిఅమ్మవార్లను మేల్కొలిపి అర్చకస్వాములు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ అభిషేకించి తులసీదళాలతో సహస్ర నామార్చన జరిపారు. ప్రధా నాలయ అష్టభుజి ప్రాకార మండపంలో స్వామి అమ్మవార్లను ముగ్ధమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్యతిరు కల్యాణోత్సవ పర్వాలు ఆగమశాస్త్రరీతిలో నిర్వహించారు. సాయంత్రం ప్రధానాలయ ముఖ మండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచా ర్యులు అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో నిత్య కైంకర్యాలు వేదమంత్రాలు మంగళవాయి ద్యాల నడుమ వైభవంగా జరిపారు. కొండపైన శివాలయంలో పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ. 27,46, 342 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

కాల్వలో పడి వ్యక్తి మృతి

సూర్యాపేటక్రైం, జూన్ 5: మురుగు కాల్వలో పడి వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లాకేంద్రంలో బుధవారం జరిగింది. పట్టణ ఇన్‌స్పెక్టర్ జి. రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... జిల్లాకేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో నివాసముండే చామల శ్రీనివాస్(48) పెయింటర్‌గా పని చేస్తుంటాడు. అతను కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడు. బుధవారం ఉదయం పెయింటింగ్ పనికోసం వెళ్తున్నానని ఇంటి నుంచి బయలు దేరాడు. పనికి వెళ్లకుండా జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర థియేటర్ సమీపంలో మురుగు కాల్వ పైన ఏర్పాటు చేసిన బండపై కూర్చున్నాడు. ఆ సమయంలో మూర్ఛ రావ డంతో శ్రీనివాస్ మురుగు కాల్వలో పడి మృతిచెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రోడ్డు దాటుతుండగా..

చివ్వేంల, జూన్ 5: సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలంలోని ఐలాపురం స్టేజీ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 45 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సున్న గుర్తుతెలియని మహిళ ఐలాపురం స్టేజీ వద్ద కొద్ది రోజులుగా బిక్షాటన చేస్తుంది. మంగళవారం రాత్రి ఐలాపురం స్టేజీ వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. మహిళా సుమారు ఎత్తు ఐదు అడుగులు, చామనఛాయ, మృతదేహంపై కాషాయరంగు చీర, గ్రీన్‌కలర్ జాకెట్ ఉంది. మృతదేహాన్ని సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం కోసం సెల్: 8712686031లో సంప్రదించాలని తెలిపారు.

చికిత్సపొందుతూ..

అనంతగిరి, జూన్ 5: రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. ఎస్‌ఐ నవీన్‌కుమార్ బుధవారం తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని వాయిల సింగారం గ్రామానికి చెందిన కలకొండ సత్యం(48) కోదాడలో గల ద్వారకా రెస్టారెంట్‌లో పనిచేస్తున్నాడు. గత నెల 30న పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా వెంకట్రాంపురం గ్రామం వద్ద బైక్ అదుపు తప్పి కిందపడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. సత్యం భార్య సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

లైంగికదాడి కేసులో నిందితుల అరెస్టు


నేరేడుచర్ల, జూన్ 5: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగురాలిపై లైంగికదాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు నేరేడుచర్ల ఎస్‌ఐ రవీంద్రనాయక్ బుధవారం తెలిపారు. నిందితులు వానరాశి రాములు, యడవెల్లి యాదగిరిలను కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

యువతి అదృశ్యం

హుజూర్‌నగర్, జూన్ 5: సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని సీతారాంనగర్ కాలనీకి చెందిన అస్మా అనే యువతి అదృశ్యమైంది. ఎస్‌ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. అస్మా ఈ నెల 1న ఇంటి నుంచి వెళ్లిపోగా బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎటో వెళ్లిపోయిందని తల్లి పర్వీన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

మహిళా కానిస్టేబుల్‌కు తేలుకాటు

నల్లగొండ, జూన్ 5: నల్లగొండ జిల్లాకేంద్రం పట్టణ సమీపంలోని దుప్పలపల్లి గోదాము సమీపంలోని వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఎమ్మెల్సీ కౌంటింగ్ సెంటర్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్‌కు బుధవారం రాత్రి తేలు కుట్టింది. మీడియా సెంటర్ సమీపంలో విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ వరలక్ష్మి తేలుకాటుకు గురికావడంతో ఆమెను 108 వాహనంలో చికిత్స నిమిత్తం నల్లగొండ పట్టణంలోని ఆసుపత్రికి తరలించారు.










భువనగిరిలో కాంగ్రెస్ జోష్

- చామలకు 2,22,170ఓట్ల మెజార్టీ
- భువనగిరిలో మూడోసారి విజయం
- పోటీ ఇవ్వని బీజేపీ, బీఆర్‌ఎస్‌లు



యాదాద్రి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ చేజిక్కించుకుంది. అంచనాలు తలకిందులు చేస్తూ భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి 2,22,170ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించింది. కాంగ్రెస్ అభ్యర్థికి 6,29, 143 ఓట్లు (44.99శాతం), బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌కు 4,06,973 ఓట్లు(29.04శాతం), బీఆర్‌ఎస్ అభ్యర్థిక్యామ మల్లేష్ కు 2,56,187ఓట్లు(18.28శాతం), సీపీఎం అభ్యర్థి ఎం .డి.జాహీంగర్‌కు 28,730ఓట్లు (2.05శాతం)వచ్చాయి. నోటాకు 4646 ఓట్లు పడ్డాయి. 2008లో నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా నల్లగొండ లోక్‌సభ స్థానాన్ని మార్పులు చేసి, భువనగి రి నియోజకవర్గంగా రూపొందించారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలుగా సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈఎన్నికల్లో మూడుసార్లు కాంగ్రెస్ పార్టీ గెలుపొందగా,ఒకసారి టీఆర్‌ఎస్ గెలిచించింది. గతంలో జరిగిన ఎన్నికల మెజార్టీతో పోలిస్తే ఈ సారి భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించడం గమనార్హం. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డికి 1,39,978 మెజార్టీ రాగా, 2024లో జరిగిన ఎన్నికల్లో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి 2,22,170ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఎం, స్వతంత్రులు బరి తో దిగారు. బీజేపీ, బీఆర్‌ఎస్, సీపీఎం ఆధిక్యం కన్పించలేదు. ఎన్నికల లెక్కింపులో మొదటి రౌండ్ నుంచి చివరి వరకు కాంగ్రెస్ అభ్యర్థికే మెజార్టీ వచ్చిం ది. నియోజకవర్గంలో 23 రౌండ్‌లకు గానూ... ఏఒక్క రౌండ్‌లోనూ బీజేపీ, బీఆర్‌ఎస్ ఆధిక్యంలో రాలేదు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కౌంటింగ్ హాల్‌కు కూడా రాలేదు.

నియోజకవర్గంలో గెలుపు ఓటములు



2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి 5,32, 795ఓట్లు, టీఆర్‌ఎస్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు 5,27,576ఓట్లు, బీజేపీ అభ్యర్థి పీవీ.శ్యాంసుందర్‌రావుకు 64,451ఓట్లు, సీపీఐ అభ్యర్థి గోదా శ్రీరాములుకు 28, 153ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 5,119 ఓట్లతో గెలుపొందారు. 2014లో టీఆర్‌ఎస్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు 4,48,245ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి 4,17,751ఓట్లు, బీజేపీ అభ్యర్థి ఇంద్రసేనారెడ్డికి 1,83,217ఓట్లు, సీపీఎం అభ్యర్థి చెరుపల్లి సీతారాములుకు 54,035ఓట్లు వచ్చాయి. 30,494ఓట్ల మెజార్టీతో బీఆర్‌ఎస్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపొందారు. 2009లో భువనగిరి నియోజకవర్గం నల్లగొండ నుంచి నూతనంగా ఏర్పడింది. ఈ ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి 5,04,103ఓట్లు రాగా సీపీఎం అభ్యర్థి నోముల నర్సింహయ్యకు 3,64,215ఓట్లు, పీఆర్పీ అభ్యర్థి చంద్రమౌలికి 1,04,872ఓట్లు, బీజేపీ అభ్యర్థి చింత సాంబమూర్తికి 45,898ఓట్లు వచ్చాయి. 1,39,978 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించింది.

నోటాకు జై కొట్టిన ఓటర్లు



ఓటర్లు నోటాకు జై కొట్టారు. జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో 1541 వచ్చాయి. ఆలేరు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 233366 ఓటర్లు ఉండగా 212102 ఓట్లు పోలయ్యాయి. భువనగిరిలో మొత్తం ఓటర్లు 216995 ఓటర్లకు గానూ195195 పోలయ్యాయి. 23వ రౌండ్లలో 659 నోటాకు వచ్చాయి. భువవనగిరి నియోజకవర్గంలో 882 ఓట్లు నోటాకు పోలయ్యాయి.

బూర నర్సయ్యగౌడ్‌కు వరుస ఓటమి

భువనగిరి నియోజకవర్గంపై బీజేపీ అధిష్టానం ఆశలు పెట్టుకుంది. అయితే ఈ నియోజకవర్గంలో ప్రజల తీర్పు కాంగ్రెస్ వైపు నిలిచింది. దీంతో ఆ పార్టీ ఆశలు గల్లంతు అయ్యాయి. టీఆర్‌ఎస్‌లో ఎంపీగా గెలిచిన డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ వరుసగా మూడుపర్యాయాలుగా ఎంపీగా పోటీ చేస్తున్నారు. 2014లో టీఆర్‌ఎస్ తరఫున గెలిచిన బూర 2019, 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే ఓడిపోవడం గమనార్హం. 2019లో కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, 2024లో మీజేపీ ఏ మాత్రం కాంగ్రెస్ పార్టీకి పోటీ ఇవ్వలేకపోయింది. మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ పార్టీ అధిపత్యాన్ని నిలుపుకుంది. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు గానూ జనగాం నియోజకవర్గం మినహా భువనగిరి, ఆలేరు, మునుగోడు, తుంగతుర్తి, నకిరేకల్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. దీంతో అన్ని నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి లీడ్ వచ్చింది. మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లో 50వేల పైచిలుకు ఓట్ల మెజార్టీ సాధించింది.

ఆలేరు నియోజవకర్గం				
రౌండ్	కాంగ్రెస్	బీఆర్‌ఎస్	బీజేపీ	[illegible]
1	4613	3727	657	53
2	5076	3402	323	34
3	5424	4026	444	99
4	4388	3459	951	71
5	4266	2743	824	96
6	4826	2779	553	86
7	5587	3272	526	86
8	4601	2773	598	45
9	5819	3228	432	80
10	6025	3578	490	57
11	7394	3012	524	65
12	5576	3672	240	69
13	5938	2924	361	86
14	7045	3045	641	58
15	5843	2974	266	67
16	5628	3014	285	87
17	5297	2760	315	79
18	5214	3222	184	56
19	5505	3207	209	98
20	5295	3690	241	73
21	5778	3674	381	78
22	4744	3217	396	42
23	481	309	22	7
మొత్తం	120363	71707	9504	1591

భువనగిరి నియోజకవర్గం				
రౌండ్	కాంగ్రెస్	బీఆర్‌ఎస్	బీజేపీ	[illegible]
1	5809	4865	553	113
2	5510	4547	343	111
3	6008	4516	350	55
4	4511	4038	510	55
5	5303	4308	826	42
6	4524	3926	772	32
7	5255	3189	1096	58
8	5824	4631	955	49
9	5724	3980	335	46
10	6187	4467	449	53
11	6078	4569	475	47
12	5769	5291	537	65
13	5383	4321	369	53
14	5416	4321	276	91
15	5847	4063	344	46
16	4581	3302	344	49
17	5981	3328	313	125
18	5877	3228	303	98
19	2485	903	61	7
మొత్తం	102742	76541	9200	1315

పట్టణవాసులు బీజేపీవైపు మొగ్గు



భువనగిరి టౌన్, జూన్ 5: భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఓడినప్పటికీ పట్టణ వాసులు మాత్రం ఆ పార్టీకే మొగ్గు చూపారు. జిల్లాలోని 6 మునిసిపాలిటీలలో పోల్ అయిన ఓట్లలో గెలిచిన కాంగ్రెస్ కంటే బీజేపీకి 1073 ఓట్లు అధికంగా లభించడం విశేషం. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీజేపీకి ఊహించని స్థాయిలో ఓట్లు రాగా ఇదే సమయంలో బీఆర్‌ఎస్ భారీగా ఓట్లు కోల్పోవడం గమనార్హం. గ్రామాలతో పోలిస్తే పట్టణాల్లో ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు కమలం పార్టీవైపు మొగ్గు చూపినట్లు పలువురు విశ్లేషిస్తున్నారు. కాగా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని రెండు మునిసిపాలిటీలైన భువనగిరి, పోచంపల్లిలో, ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగట్ట, ఆలేరులో కూడా బీజేపీనే పై చేయి సాధించింది. మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్, తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూరులో మాత్రం బీజేపీ కంటే కాంగ్రెస్ అధిక్యం ఓట్లు సాధించింది. జిల్లాలోని ఆరు మునిసిపాలిటీల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్, ఇతరులకు పోలైన ఓట్లు ఇలా...

భువనగిరి మండలంలో గ్రామాల వారీగా..

భువనగిరి రూరల్, జూన్ 4: భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి మండలంలోని 34గ్రామ పంచాయతీలకు సంబంధించి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి (కాంగ్రెస్), డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ (బీజేపీ), క్యామ మల్లేశం (బీఆర్‌ఎస్) పార్టీ అభ్యర్థులకు పోల్ అయిన ఓట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

గ్రామం	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్‌ఎస్
బస్వాపురం	698	675	390
ముత్తిరెడ్డిగూడెం	533	420	351
గంగసానిపల్లి	154	215	106
వడాయిగూడెం	200	399	129
కూనూరు	501	258	244
బాలంపల్లి	169	74	88
కేసారం	164	236	100
పెంచికల్ పహాడ్	211	131	130
రామచంద్రాపురం	152	176	56
చందుపట్ల	525	770	360
వీరవెల్లి	680	302	451
ముస్త్యాతపల్లి	258	181	138
చీమలకొండూరు	461	297	166
గౌస్‌నగర్	356	269	97
బండసోమారం	427	389	237
ఎర్రంబెల్లి	186	173	95
నమాత్‌పల్లి	286	272	169
నందనం	351	447	117
నాగిరెడ్డిపల్లి	333	348	230
అనాజీపురం	511	464	335
బొల్లేపల్లి	808	494	238
సిరివేణికుంట	99	293	19
ఏటిబి తండా	399	83	143
ఆర్‌ఎన్ తండా	376	121	133
పీబి తండా	325	180	110
సూరెపల్లి	239	271	167
అనంతారం	563	707	257
తుక్కాపురం	627	519	355
తాజీపూర్	250	177	568
వడపర్తి	363	482	256
హన్మాపురం	614	579	423
మన్నెవారి పంపు	170	166	167
బిఎన్‌తిమ్మాపూర్	560	665	300
జమ్మాపూర్	258	22	183

మునిసిపాలిటీ	ఓట్లు	పోలైనఓట్లు	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్‌ఎస్	ఇతరులు
భువనగిరి	46193	34203	13749	15984	3966	509
చౌటుప్పల్	26426	21869	9818	8381	2371	585
పోచంపల్లి	17008	13244	4924	6100	1635	939
మోత్కూరు	14148	10495	5678	2267	1743	805
ఆలేరు	13221	10025	3805	4053	1678	989
యాదగిరిగుట్ట	13144	10345	3160	5422	1301	459
మొత్తం	1,30,140	1,00,181	41134	42207	13054	3786

కాంగ్రెస్‌కు పెరిగిన మెజార్టీ

మోత్కూరు/ భూదాన్ పోచంపల్లి, జూన్ 5: తుంగతుర్తి నియోజక వర్గంలో గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు తగ్గినప్పటికీ మెజార్టీ భారీగా పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే సామేల్‌కు 1,29,535 ఓట్లు రాగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 1,03,087 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 26,448 ఓట్లు తగ్గాయి. కాగా అప్పుడు సామేల్‌కు తన సమీప ప్రత్యర్థి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌పై 51,094 ఓట్ల మెజార్టీ రాగా ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డికి తన సమీప ప్రత్యర్థి బీఆర్‌ఎస్‌కు చెందిన క్యామ మల్లేష్‌పై 63,409 ఓట్ల ఆధిక్యం లభించింది. అసెంబ్లీ ఎన్నికల్లో నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో మెజార్టీ సాధించినట్టుగానే ఈ ఎన్నికల్లోనూ నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో కాంగ్రెస్ మెజార్టీ సాధించింది. మోత్కూరు, తుంగతురి, శాలిగౌరారం మండలాల్లో బీజేపీ రెండో స్థానంలో ఉండగా మిగతా ఏడు మండలాల్లో బీఆర్‌ఎస్ రెండో స్థానంలో ఉంది. మొత్తంగా నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ రెండో స్థానంలో ఉండగా, బీజేపీ మూడో స్థానంతో సరిపెట్టుకుంది.

క్రాస్ ఓటింగ్‌తో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు తగ్గిన ఓట్లు

పార్లమెంటు ఎన్నికల్లో 39 మంది అభ్యర్థులు రంగంలో ఉండటంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఓట్లు క్రాస్ అయ్యాయి. ముఖ్యంగా బీఆర్‌ఎస్ ఓట్లు అధికంగా బీజేపీకి క్రాస్ కావడంతో అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే బీజేపీకి ఓట్లు బాగా పెరిగాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ 78,441 ఓట్లు రాగా ఈ ఎన్నికల్లో 39,678 ఓట్లు వచ్చాయి. సుమారు సగం ఓట్లు తగ్గాయి. అసెంబ్లీ ఎన్నికల్లో నోటాకు 1,351 ఓట్లు పోల్ కాగా ఈ ఎన్నికల్లో నోటాకు 536 మాత్రమే పడ్డాయి. నోటాకు కూడా 815 ఓట్లు తగ్గాయి.

భూదాన్‌పోచంపల్లిలో కాంగ్రెస్‌కు 2129 ఓట్ల మెజారిటీ

భూదాన్‌పోచంపల్లి మునిసిపల్ పరిధిలో బీజేపీ సత్తా చాటుకోగా మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ ఆధిక్యత చాటుకుంది. కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌పై మండలంలో 2129 ఓట్ల ఆధిక్యత సాధించారు. భూదాన్‌పోచంపల్లి మండల వ్యాప్తంగా 43,269 మంది ఓటర్లు ఉండగా 37,356 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 15,283 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌కు 13,154 ఓట్లు, బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు 6727 ఓట్లు వచ్చాయి. మండలంలో బూర నర్సయ్యగౌడ్‌పై కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి 2129 ఓట్లు మెజార్టీ సాధించారు. మునిసిపాలిటీ పరిధిలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిపై బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ 1178 ఓట్లు మెజార్టీ సాధించారు. మున్సిపాలిటీ పరిధిలో బీజేపీకి 6100 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 4824 ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 1635 ఓట్లు వచ్చాయి. మండలంలో కాంగ్రెస్‌కు అత్యధికంగా జూలూరులో 633 ఓట్ల మెజార్టీ వచ్చింది. బీఆర్‌ఎస్‌కు ఇంద్రియాల గ్రామంలో 144 ఓట్ల మెజార్టీ వచ్చింది. అయితే మున్సిపాలిటీతో పాటు రూరల్‌లో కూడా బీఆర్‌ఎస్‌కు ఎక్కడా ప్రభావం కనిపించలేదు. భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీ, మండలంలోని జలాల్‌పూర్, ఇంద్రియాల గ్రామాలు మినహా మిగతా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధిక్యత కనబరిచింది. మండల పరిధిలోని పలు గ్రామాల్లో, పట్టణంలో బీఆర్‌ఎస్ నుంచి బీజేపీకి ఓట్ల బదలాయింపు జరిగినట్లు ప్రచారం సాగుతోంది.

మండలాలవారీగా ఆయా పార్టీలకు వచ్చిన ఓట్ల వివరాలు ఇలా..						
మండలం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	కాంగ్రెస్	బీఆర్‌ఎస్	బీజేపీ	సీపీఎం
మోత్కూరు	27,074	20,339	18,866	3,837	4,044	291
అడ్డగూడూరు	22,769	16,865	9,311	3,334	2,910	130
శాలిగౌరారం	40,410	29,580	16,234	5,122	5,863	375
అర్వపల్లి	24,171	18,766	10,319	4,156	2,694	349
నూతనకల్	28,582	20,976	11,444	4,715	2,835	608
మద్దిరాల	25,078	18,056	9.626	4,245	2,549	286
తుంగతుర్తి	33,971	24,883	12,682	4,454	5,501	283
నాగారం	24,246	17,430	10,025	3,752	2,258	99
తిరుమలగిరి	32,964	24,950	12,580	6,063	4,310	225
మొత్తం	2,59,265	1,91,845	1,03,087	39,678	32,964	2,646

చౌటుప్పల్‌లో కాంగ్రెస్‌కు తగ్గిన మెజార్టీ

చౌటుప్పల్ టౌన్: ఆరు నెలల క్రితం జరిగిన మునుగోడు అసెంబ్లీ ఎన్నికలతో భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను పోల్చుకుంటే చౌటుప్పల్ మునిసిపాలిటీలో కాంగ్రెస్‌కు మెజార్టీ ఓట్లు తగ్గిపోగా, బీజేపీ గణనీయంగా ఓటింగ్‌ను పెంచుకుంది. బీఆర్‌ఎస్ భారీగా నష్టపోయింది. 2023 నవంబరు 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సమీప ప్రత్యర్థి బీఆర్‌ఎస్‌పై 4,583 ఓట్ల మెజార్టీని సాధించగా, గత నెల 13న జరిగిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి బీజేపీపై కాంగ్రెస్ కేవలం 1,437 ఓట్ల మెజార్టీని మాత్రమే పొందగలిగింది. అంటే కాంగ్రెస్ కు 3,146 ఓట్ల మెజార్టీ తగ్గిపోయింది. ఈ ఎన్నికల్లో బీజేపీ కి ఓటింగ్ గణనీయంగా పెరిగి పోగా, బీఆర్‌ఎస్ మాత్రం భారీగా నష్టపోయింది. మునిసిపాలిటీలోని 27 బూత్‌లలో 26,426 మంది ఓటర్లు ఉండగా, అందులో 21,869 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో కాంగ్రెస్‌కు 9,818 ఓట్లు, బీజేపీకి 8,381 ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 2,371 ఓట్లు పోలయ్యాయి. 2023 నవంబరు 30 న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చౌటుప్పల్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ 11,305 ఓట్లు, బీఆర్‌ఎస్ 6,722 ఓట్లు, బీజేపీ 3,900 ఓట్లను సాధించాయి. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. కానీ చేరికలు కాంగ్రెస్‌కు ఓటింగ్ పరంగా ఉపయోగపడలేదు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు: ఎంపీ చామల

భువనగిరి రూరల్/ఎంస్థాన్ నారాయణపురం, జూన్ 5: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు మేలు చూకురుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. టీపీసీసీ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ఆధ్వర్యంలో బుధవారం భువనగిరికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముఖ్య నేతలు హైదరాబాద్‌లో చామల నివాసంలో ఎంపీని కలిసి సన్మానించారు. కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి తనను భారీ మెజార్టీతో గెలిపించారని భువనగిరి ప్రాంత ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గ షైసయ్య, చుక్క స్వామి, పి.ఏసుబాబు ఉన్నారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గిరిజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కరెంటోతు బిక్షపతి నాయక్ , కాట్రోత్ సాగర్, జగన్, రాజు పాల్గొన్నారు.

పోరాట పంథా కొనసాగిస్తాం: జహంగీర్

భువనగిరి టౌన్, జూన్ 5: లోకసభ ఎన్నికల్లో భువనగిరి నుంచి సీపీఎం పోటీ చేసి ఓడినప్పటికీ ప్రజలకు చేరువయ్యామని, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాట పంథా కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. బుధవారం భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడి దారీ పార్టీలు డబ్బు, మద్యం ఏరులై పారించగా సీపీఎం మాత్రం ప్రజా పోరాటాల ఆధారంగానే ఎన్నికల బరిలో నిలిచిందన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా నియోజకవర్గంలోని ప్రజలకు సీపీఎం సిద్ధాంతంపై అవగాహన కల్పించగలిగామని 178 గ్రామాల్లో సభలు, మరిన్ని ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించామన్నారు. ఎన్నికల్లో ఆదరించిన ప్రజలకు సీపీఎం కృతజ్ఞతలు తెలుపుతున్నదన్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో భువనగిరిలో సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన చామల కిరణ్‌కుమారెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భట్టుపల్లి అనురాధ, కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాల్‌రాజ్, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను గుర్తించాలి: కలెక్టర్



భువనగిరి అర్బన్, జూన్ 5: బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 6 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాటలో భాగంగా మండల, గ్రామీణ స్థాయి, అమ్మ ఆదర్శ కమిటీలు సమన్వయంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, నాణ్యమైన విద్యపై తల్లిదండ్రులకు వివరించాలన్నారు. అంగన్‌వాడీల నుంచి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలన్నారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో కలిసి అర్హత కలిగిన తరగతుల్లో వారిని తిరిగి చేర్పించేలా కృషి చేయాలన్నారు. 6న బడిబాట కార్యక్రమంపై మండల కమిటీల సమావేశం నిర్వహించాలన్నారు. 6 నుంచి 11వ తేదీ వరకు ఉదయం 7 నుంచి 11గంటల వరకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. బడిబాట ప్రారంభం రోజు పూర్వ విద్యార్థులతో ప్రమాణాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. 7న ఇంటింటా పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, విద్యార్థుల వివరాలను విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. 8 నుంచి 10వ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ప్రభుత్వ పాఠశాల్లో వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. 11న గ్రామ సభలు, 12న పాఠశాలలను అలంకరించి విద్యార్థులకు స్వాగత దినోత్సవం నిర్వహించాలన్నారు. 13న తరగతుల వారీగా విద్యార్థులు రూపొందించిన పోస్టర్లు, చార్టులతో తరగతి గదులను అలంకరించాలన్నారు. 14న సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించాలన్నారు. 15న సాహిత్య, విద్య, బాలికల విద్యా దినోత్సవం నిర్వహించాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. 18న డిజిటల్ తరగతులపై అవగాహన కల్పించి విద్యార్థులతో మొక్కలు నాటించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మాధ్యం, 'ఇంటింట చదువుల పంట' యాప్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. 19న క్రీడా దినోత్సవం నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

విత్తనాలు అధిక ధరకు అమ్మితే కఠిన చర్యలు

రామన్నపేట, జూన్ 5: విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా స్పాట్ టీం ఏడీ బి.వెంకటేశ్వర్లు, ఏడీఏఎస్ స్వప్న అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను మోత్కూరు, రామన్నపేట వ్యవసాయ అధికారులతో కలిసి బుధవారం తనిఖీ నిర్వహించారు.

మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ

భువనగిరి టౌన్, జూన్ 5: కాలుష్య నియంత్రణ, మొక్కలను నాటి సంరక్షించడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు అన్నారు. బుధవారం భువనగిరి జిల్లా న్యాయస్థానంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. జీవజాతిపై తీవ్ర ప్రభావం చూపే కాస్మిక్ కిరణాలను నియంత్రించేందుకు ఓజోన్ పొరను పరిరక్షించుకోవాలన్నారు. కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి.మాధవీలత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బి.హరినాథ్, కె.కృష్ణ పాల్గొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వన నేస్తం అవార్డు గ్రహీత వెల్లంకి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.



భువనగిరిలో మొక్కను నాటుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

చౌటుప్పల్ టౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని దివీస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్. రామకృష్ణ కోరారు. కార్మికులు, ఉద్యోగులు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేశారు. పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్, జీఎంలు పి. సుధాకర్, జి.బాలకిషోర్, ఎన్విరాన్‌మెంట్ ఏజీఎం డి.రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని బీరప్ప గుడి వద్ద ఏంపీడీవో శంకరయ్య మొక్కలు నాటారు. ఏపీవో రవీందర్, పంచాయతి కార్యదర్శి కృష్ణయ్య, సిబ్బంది ఉన్నారు.

రామన్న పేట: మండలంలోని కక్కిరేణిలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సీజీఆర్) పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. సామాజిక కార్యకర్త వేముల సైదులు, ఈదులకంటి శివకుమార్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

చౌటుప్పల్ టౌన్ : తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు టీడీపీ మునుగోడు ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య తెలిపారు. చౌటుప్పల్ మండలంలో ఈ నెల 20 నుంచి 28 వరకు గ్రామాలలో టీడీపీ బృందం పర్యటన వివరాల కరపత్రాలను బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో లక్ష్మయ్య ఆవిష్కరించారు.

వలిగొండ: ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి కిందపడ్డ ఒక గీత కార్మికుడికి బుధవారం గాయాలు అయ్యాయి. గ్రామస్తులు వివరాల ప్రకారం మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన జువ్వగాని కిష్టయ్య వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్ర గాయాలు కాగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఆలేరు రూరల్: మురికి నీరు ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతున్నా మునిసిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ స్థానిక డబుల్ బెడ్‌రూం కాలనీ వాసులు మునిసిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఆలేరు రూరల్: కేంద్రంలో బీజేపీ మూడోసారి గెలుపొందడం పట్ల హర్షం ప్రకటిస్తూ ఆలేరులో బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. నాయకులు పసుపునూరి వీరేశం, నంద గంగేష్, పంపరి లక్ష్మీనారాయణ, తునికి దశరథ ఉన్నారు.

వలిగొండ: శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి పని చేస్తోందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ తెలిపారు. మండల కేంద్రంలో ఈ నెల 18 నుండి 20 వరకు యాదగిరిగుట్టలో జరగబోయే దళిత కుల పోరాట సమితి కరపత్రంను ఆవిష్కరించారు.

భూదాన్‌పోచంపల్లి : నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు వంగూరి కృష్ణ సేవలు చిరస్మరణీయమని నేతాజీ యువజన సంఘం సభ్యులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు అన్నారు. పోచంపల్లిలో సంస్మరణ సభ నిర్వహించారు. కృష్ణ చిత్రటానికి పూలమాల వేసి, నివాలులర్పించారు.

పోచంపల్లి బ్యాంకుకు రెండు జాతీయ అవార్డులు

భూదాన్‌పోచంపల్లి, జూన్ 5 : భారతరత్న సహకారి సమ్మాన్ ముంబయి వారి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని భూదాన్‌పోచంపల్లికి చెందిన ది పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు రెండు జాతీయ ఉత్తమ అవార్డులను మంగళవారం సాధించింది. బుధవారం పట్టణంలోని పోచంపల్లి బ్యాంకు కార్యాలయంలో అవార్డులను సాధించిన సీఈవో సీత శ్రీనివాస్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం, సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతూ తాము సాధించిన రెండు జాతీయ అవార్డుల్లో ఒకటి బెస్ట్ ఎన్‌పీఏ అవార్డు, రెండోది బెస్ట్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఇన్ తెలంగాణ సాధించినట్లు తెలిపారు. జాతీయ అవార్డుల సాధనకు కృషి చేసిన బ్యాంకు సీఈవోకు, సిబ్బందికి, పాలనవర్గాన్ని అభినందించారు.



భారతరత్న సహకారి సమ్మాన్ అవార్డును అందుకుంటున్న పోచంపల్లి బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్

ఉపాధిహామీ కూలీల సంతకాలు ఫోర్జరీ

రూ.1.60లక్షలు కాజేసిన బీపీఎం

ఆత్మకూరు(ఎం) జూన్ 5: ఉపాధికూలీల సంతకాలను ఫోర్జరీ చేసి లక్షాఅరవై వేల రూపాయలను బీపీఎం కాజేసిన విషయం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాయిపల్లి, సర్వేపల్లి, మోటకొండూరు మండలంలోని కొండాపురం గ్రామాలకు చెందిన ఉపాధి కూలీలకు సర్వేపల్లి బ్రాంచిపోస్టుమాస్టర్ శివ ప్రతీనెలా కూలీలకు కూలి డబ్బులు పంపిణీ చేస్తుంటాడు. కాగా రెండు రోజులనుండి రాయిపల్లి గ్రామానికి చెందిన కొందమంది కూలీలకు తమ అకౌంట్‌లో నుంచి డబ్బులు డ్రా చేసినట్లు ఫోన్లకు మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఆందోళన చెందిన కూలీలు మండల కేంద్రంలోని ఎస్‌పీఎం పోస్టుమాస్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు కూలీలు తెలిపారు. పోస్టల్ సిబ్బంది బుధవారం రాయిపల్లిలో విచారణ చేసి కూలీల ఖాతా పుస్తకాలను పరిశీలించగా అసలు విషయం బయటపడింది. బీపీఎం శివ కరువు పనికి వచ్చిన కూలీల పేరుతో ఈ నెల 1తేదిన ఓచర్లు రాసి తానే ఫోర్జరీ సంతకాలు చేసి 1లక్షా 60 వేల 184 రూపాయలను కాజేసినట్లు విచారణలో తేలింది. పై విషయం పై ఎస్‌పీఎం అమర్‌నాథ్‌ను వివరణ అడగగా కూలీల ఫిర్యాదు మేరకు బీపీఎంపై గ్రామంలో విచారణ జరిపించామని పూర్తి వివరాలతో కూడిన నివేదికను జిల్లా ఎస్‌పి కార్యాలయానికి పంపినట్లు తెలిపారు.